మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ఓటరు నమోదు దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :** ఓటరు నమోదుకు వచ్చే దరఖాస్తులకు క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ ఆదేశించారు. ఓటరు నమోదుకు జిల్లాలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా కలెక్టర్ ఆదివారం ఠాంఠీకుంట తాండా,సోలిపూర్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అందులో ఫారం.6 ఎన్ని ఫారం 7,8 ఎన్ని వచ్చాయని బి.ఆర్.ఒ ను వివరాలు అడిగారు.వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు.అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు దాటిన యువత సెప్టెంబర్,19 వరకు ఆన్లైన్ ద్వారా కానీ ఆఫ్ లైన్ ద్వారా కానీ తమ పేరు ను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. ఘనపూర్ తహశీల్దార్ పాండు నాయక్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



ఓటరు నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## పేదలపై పెనుభారం మోపిన మోడీ ప్రభుత్వం..

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు, ఇతర వమురు ధరలను పెంచి పేదలపై పెను భారం మోపిందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల అన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల, ఉద్యోగాల కల్పన కోసం సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా క్యాంపెయిన్ నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్,కర్ణమ్మకుంట,లక్ష్మీ నరసింహకాలనీలలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లాసహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ కూరగాయల ధరలు విపరీతంగా ఊహించని రీతిలో పెరిగాయని,పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలపై పన్నులు విధించడం, ధనికులకు సబ్సిడీ ఇవ్వడం కేంద్ర బిజెపి విధానమని మండిపడ్డారు.సిలిండర్ ధరను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజల జీవనంపై మోడీ ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందని విమర్శించారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని హామీ ఇచ్చి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే మరిచిందన్నారు.మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని క్యాంపెయిన్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో శ్యామల, శాంతమ్మ,ఉమా,శేషమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఐద్వా మహిళా సంగం నాయకులు

## పర్యటన ఫలాలు తెలంగాణ రైతాంగానికి అందాలి..

**మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు**

**వనపర్తి,సెప్టెంబర్03,ప్రభాతవార్త:** భవిష్యత్ తరానికి నాణ్యమైన ఆహారం,వ్యవసాయ రంగానికి సాంకేతిక పనిముట్లు అందించాలన్నదే సీఎం కేసీఆర్ ఉద్దేశ్యమని బిఆర్ఎస్ జిల్లా అధికారి ప్రతినిధి.వాకిటి శ్రీధర్ అన్నారు.అమెరికలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన మంత్రి,నిరంజన్ రెడ్డి వ్యవసాయంలో అనేక మెలకువలను తెలుసుకొని వనపర్తికి వచ్చిన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే మెలకువలను తెలుసుకొని వనపర్తికి వచ్చిన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను బిఆర్ఎస్ నాయకులు పూల బొకే అందజేసి,ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో మన ప్రాంతానికి తగినట్టు, రైతాంగానికి అవసరమైన సాంకేతిక పనిముట్లు అందుబాటులోకి రావాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు.వ్యవసాయరంగంలో కూలీల కొరతకు అధిగమించేందుకు వ్యవసాయ యాంత్రీకరణనే పరిష్కారం అని కేసీఆర్ సూచన మేరకు కృషిచేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాలని కోరారు.భవిష్యత్ తరానికి నాణ్యమైన ఆహారం, వ్యవసాయ రంగానికి నూతన సాంకేతికత కోసం అమెరికా సంస్థల సహకారం ఉపయోగపడాలన్నారు.దీని కోసం అమెరికాలో పర్యటించి వచ్చిన మంత్రి నిరంజన్ రెడ్డికి పర్యటన ఫలాలు తెలంగాణ రైతాంగానికి వీలైనంత త్వరగా అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, మైనార్టీ అధ్యక్షులు జోహేజ్,గంధం చింటూ,కార్తీక, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి నిరంజన్ రెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

## ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన..

**చిన్నంబావి,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో జిల్లా సిపిఎం కార్యదర్శి జబ్బర్ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది.ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిరసన కార్యక్రమాల్లో వందలాది మంది ప్రజలు పాల్గొనాలని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పిలుపునిచ్చారు.దేశంలో రోజురోజుకు నిత్యవ సర సరుకులు ధరలు హద్దులు అదుపు లేకుండా పెరుగుతున్నాయనీ,బియ్యం ధరల కు రెక్కలు వచ్చాయనీ,పప్పుల ధరలు కొండెక్కాయని కూరగాయలు, నూనెల ధరలు ఆకాశాలు అంటుతున్న ,కేంద్ర ప్రభుత్వ ధరలు పెంచడం మూలంగా ప్రజలకు గగ్గోలు పెడుతున్నారని దేశంలో కోట్లాదిమంది ప్రజలు పేదరికంతో మగ్గుతున్నారని పేదలపై పన్నుల భారం పెంచి దారిద్రంలోకి నేడుతున్నారని జబ్బర్ కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు.నిత్యవసర సరుకుల ధరలు 2014లో ఉన్నధరలను పరిశీలిస్తే నేడు 50శాతం నుండి 200శాతానికి సరుకులు ధరలు పెరిగాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని అదేవిధంగా దేశంలో ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడినటువంటి విధానాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వము సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఎం ఆంజనేయులు,చిన్నంబావి మండల కార్యదర్శి కే రాజేందర్ గౌడ్,కమిటీ సభ్యులు దర్గాస్వామి,ఎం వెంకటేష్,బి శివుడు,చిన్నబాబు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

## ఉమ్మడి జిల్లాలో 4 సీట్లు కేటాయించాలి...

**- లంబాడీలను విస్మరిస్తే పార్టీలకు పుట్టగతులుండవు...**

**- ఓయూ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్‌తోనే గిరిజన తండాలకు గుర్తింపు వచ్చిందని, వలస పాలకుల చేతిలో సమాజానికి దూరంగా ఉన్న తండాలు నేడు ఆత్మగౌరవ బావుట ఎగురవేస్తున్నాయని ఓయూ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర రాష్ట్రంలో గత పాలకులు గిరిజనులను ఓటు బ్యాంక్‌లుగా చూశారని, గిరిజన లంబాడీలను విస్మరిస్తే పార్టీలకు పుట్టగతులుండవని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా గిరిజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ – మిగతా2లో..

## కోయిల్‌సాగర్‌లో నిలకడగా నీటిమట్టం..

**- ఆయకట్టుకు నీటిసరఫరా నిలిపివేత - ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న కృష్ణజలాలు**

**దేవరకద్ర,సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం నిలకడగా ఉంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు గత కొన్ని రోజులుగా తరలిస్తునారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది.దీంతో ఆదివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 27.5 ఫీట్లకు చేరి నిలకడగా ఉంది. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరా నిలిపివేశారు.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 5 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.



# త్వరలో కర్వెనకు నీళ్లు..!

**మహానగరంలో మహబూబ్‌నగర్..**

**నిర్మాణ రంగం ఊపందుకోవడంతో పెరిగిన ఉపాధి అవకాశాలు..**

**ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ భవన ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్‌నగర్ బూర్యో,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త :** ఒకప్పుడు వలసల జిల్లాగా పేరున్న మహబూబ్‌నగర్ నేడు ఎవరూ ఊహించని విధంగా మహానగరంగా విస్తరిస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు,సాంస్కృతిక,పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మహబూబ్‌నగర్ అంటే అభివృద్ధి చిరునామాగా మార్చేశామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ వెనుక వైపు ఉన్న వడ్డెర బస్తిలో (పద్మావతి కాలనీ)రూ.10 లక్షలతో నిర్మించిన ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రిని క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు.అనంతరం ఆయన నూతన భవనాన్ని ప్రారంభించారు.ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్‌ను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఒకప్పుడు తాగు నీటి కోసం గోస పడిన మహబూబ్‌నగర్ ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు.సమైక్య రాష్ట్రంలో ఉద్యోగ,ఉపాధి అవకాశలు పెరిగాయన్నారు. ఈ రంగం పై ఆధారపడిన వ్యాపారాలు కూడా పెరిగాయన్నారు.గుర్తింపు పొందిన కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం ద్వారా అండగా నిలుస్తున్నామని తెలిపారు.



మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**త్వరలో పాలమూరు నీళ్లు...**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి త్వరలో కరివెన రిజర్వాయర్‌కు నీటి విడుదల చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.సమైక్య రాష్ట్రంలో తిరిగి అన్యాయానికి గురైన ఈ ప్రాంతాన్ని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటితో సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించుకున్నారన్నారు.జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటిని అందించడమే తమ అధ్యయమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టంగా చేశారు.ప్రాజెక్టులకు నీటి విడుదలతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.ముడా చైర్మన్ గంజి వెంకన్న మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు,బీఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, కౌన్సిలర్లు అంజాద్, అనంతరెడ్డి,ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ అధ్యక్షుడు సలీం బాషా, అధ్యక్షుడు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,పవన్ తదిరతులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ 2 భారీ గజమాలతో మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్ సభ్యులు

# విజయం నాదే నేనే ఎమ్మెల్యే...

**- నేతల వైఖరిపై అధిష్టానంకు ఫిర్యాదు చేస్తా...**

**- కార్యాచరణతో కార్యకర్తలను సమాయత్తం చేస్తాం...**

**- మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** రాబోవు సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బెదిరింపులు, గుండాయిజం చేసిన, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి కుటుంబం కుట్రలు, కుతంత్రాలు పన్నిన ఎన్నికల్లో తాను విజయం సాధించడం ఖాయమని, ఎమ్మెల్యేను నేనే అని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి 2018 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై 2018 ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరి అన్ని ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కృషి చేయడంతో పాటు కుమ్మక్కు రాజకీయాలు చేపట్టారని, అయినప్పటికి తాను కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో పనిచేస్తూ జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్, సింగిల్‌విండో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఎంతో కృషి చేసి, ఎక్కడ లేని విధంగా నియోజకవర్గంలో ఇద్దరు జెడ్పీటీసీలను గెలిపించడం జరిగిందని, అదే విధంగా కౌన్సిలర్లను, ఎంపీపీలను సర్పంచ్‌లను గెలిపించాలని, బీజేనిపల్లి ఎంపీపీ స్థానం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి చైర్మన్ పదవిని కూడా దామోదర్‌రెడ్డి నిర్వాకం వల్లే తాము కోల్పోవలసి వచ్చిందన్నారు. మోహన్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సందర్భంలో కూడా ఆయనకు వ్యతిరేకంగా స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి నిలిచి ఓటమికి కృషి చేశారని, తాను రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఎన్నికల్లో పోటీ చేస్తే తన ఓటమికి టీఆర్ఎస్‌తో జతకట్టి నేడు ఎమ్మెల్యేతో పడక ఆయన మర్యాద ఇవ్వడం లేదని, వ్యక్తిగత స్వార్థంతో కుమారుడును కాంగ్రెస్ పార్టీలో చేర్చి ఆయన మాత్రం టీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పిలిపించుకొని సమావేశం నిర్వహించడం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డికి తగదని, ఇప్పటికి బీఆర్ఎస్ కండువాతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకరతలు, శ్రేణుల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, డీపీసీసీ సభ్యులు బాలగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోటయ్య, తాడూర్ మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, నాయకులు బంగారు, పర్వతాలు, నిజామొద్దిన్, సుల్తాన్, సత్యం, అహ్మద్, భీమయ్య, రాజు, చంటి వాల్యానాయక్ తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

# నెలన్నర రోజుల్లో కరివెన రిజర్వాయర్‌కు నీళ్లు..!!

**భూత్పూర్,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త :** రానున్న 45రోజుల్లో కరివెన రిజర్వాయర్‌ను నీటితో నింపెస్తామని రాష్ట్ర నీటిపారుదలశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం భూత్పూర్ మండలం కరివెన వద్ద నిర్మంచిన రిజర్వాయర్‌ను రజత్‌కుమార్ సందర్శించారు.తొలుత నార్లాపూర్ వద్ద మొదటి పంపు డ్రైరన్ ను ప్రారంభించిన అనంతరం కరివెన రిజర్వాయర్‌ను సందర్శించిన అనంతరం రజత్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు మొదట నార్లాపూర్ రిజర్వాయర్ నింపిన అనంతరం ఏదుల, వట్టెం రిజర్వాయర్ల నుంచి కరివెన రిజర్వాయర్లను నింపుతూ 45రోజుల్లో కరివెన రిజర్వా యర్‌కు నీటిని తీసుకువస్తామని చెప్పారు.ఉత్తర తెలంగాణ కాళేశ్వరం తరహాలో దక్షిణ తెలంగాణలో పాలమూర్-రంగారెడ్డి కరివెన రిజర్వాయర్‌ను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి అన్ని రకాల పర్యావరణ అనుమతులు దొరికాయని పాలమూరుతో పాటు రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ప్రభత్వం కృషి చేస్తోందని తెలిపారు.నీటిని నింపడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని మిషన్ భగీరథకు సంబంధించి వట్టెం వద్ద పైపును మా చిన్న సమస్యతో పాటు కుడికిల్ల వద్ద డిప్ కట్ సమస్యను వెంటనే పరిష్కరించి నీటి సరఫరా సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.కాళ్వేశ్వరం ప్రాజెక్టుకు ప్రభుత్వ ఆశీస్సులున్నట్లే కరివెన ప్రాజెక్టుకు కూడా మెండుగా ప్రభుత్వ అండదండలు, ఆశీస్సులున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళిధర్‌రావు, మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టుల సీఈ బీవీ రమణారెడ్డి,నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్,ఎస్ఈ చక్రధర్,శ్రీనివాసులు,ఇతర ఇంజినీర్లు,బిజినేపల్లి తహసిల్దార్ రాములు పాల్గొన్నారు.




మీడియాతో మాట్లాడుతున్న రజత్‌కుమార్

# స్వరాష్ట్రంలోనే పంచాయతీల అభివృద్ధి:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**- మాచారంలో రూ.20లక్షలతో నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన - ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరికలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** పల్లెలను, పంచాయతీలను గతంలో ఎవరూ పట్టించుకోలేదని, గత తొమ్మిదేండ్లలోనే ఎంతో అభివృద్ధిచేశామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు.జడ్చర్ల మండలం మాచారం గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించనున్న పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు అందజేయడంతో చెత్తాచెదారం లేదని, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో రోగాలు, అంటు వ్యాధులు కూడా తగ్గాయన్నారు. తొమ్మిదేండ్లలో పల్లెల రుపురేఖలే మారిపోయాయన్నారు.

**కాంగ్రెస్ నాయకుల చేరికలు..** మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 30 మందికి పైగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిబద్ధతతో పని చేసే ప్రతి కార్యకరకు పార్టీలో గుర్తింపు ఉంటుందని చెప్పారు. పార్టీ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో నరేశ్‌చారి, పానుగంటి రాములు,వార్డు సభ్యులు రంగమ్మ, మోహన్, నర్సింహులు,జగత్‌రెడ్డి, కిట్టు, అమర్‌నాథ్‌రెడ్డి, సురేశ్,భిక్షపతి,శివ ఉన్నారు.కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ కోడ్గల్‌యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, మాచారం సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ చిన్నారపల్లి రవి, తిరుపతి రెడ్డి,యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి, తిరుపతయ్య, బాల్‌నాగయ్య , తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**రోడ్డు మరమ్మతులు చేపట్టాలి..**

**సిగ్నల్ గడ్డ వద్ద ప్రధాన రహదారి పరిశీలన**

జడ్చర్ల సిగ్నల్ వద్ద ప్రధాన రహదారి మరమ్మతు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఆదివారం జడ్చర్ల సిగ్నల్ గడ్డ వద్ద గుంతలమయంగా మారిన రహదారిని ఆయన కాంట్రాక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## చిగురించిన రైతన్న ఆశలు...

**- కళకళలాడుతున్న చెరువులు, కుంటలు...**

**- కల్వకుర్తిలో భారీగా నమోదైన వర్షపాతం..**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతన్నలు దుక్కి దున్ని చదును చేసి నాటిన విత్తనాలు ఎక్కడ ఎండిపో తాయో నన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్న రైతన్నకు శనివారం రాత్రి కురిసిన వర్షం ఊరటనిచ్చింది. చెమటోడ్చి అప్పులు చేసి సాగు చేస్తున్న పంటలు మొలకెత్తకుండానే భూమిలో కలిసిపోతాయేమోనన్న ఆవేదన ఒక్కసారిగా వరుణదేవుడి కరుణతో భారీ వర్షం కురియడం వల్ల రైతన్న మోమోలో చిరునవ్వు చిగురించింది. ఇటీవల కాలంలో గత కొన్ని నెలలుగా వర్షాలు కురియకపోవడం వల్ల పంట చేనులు బీడులు పారడంతో వరుణదేవ కరుణించవా అంటూ రైతులు ప్రాధేయపడిన రోజులవి. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కల్వకుర్తి ప్రాంతంలోని చెరువులు, కుంటలు నిండి ఆ ప్రాంతమంతా జలాశయంతో నిండటంతో రైతన్నలు మా పంటలకు డొకా లేదని ఆనందోత్సవాల్లో మునిగిపోయారు. కల్వకుర్తిలో సుమారుగా 110.8 మిల్లి మీటర్లు కురిపోయడంతో వారం రోజులు వర్షాలు పడకపోయిన పంటలకు పిచికారి చేయాల్సిన రసాయాన ఎరువుల కోసం ఫర్టిలైజర్ షాపుల వద్దకు రైతులు తరలుతున్నారు.



కల్వకుర్తిలో కురిసిన వర్షానికి నిండిన చెరువు

## ముదిరాజ్‌లను బీసీఎలో చేర్చాలి..!!

**భూత్పూర్‌లో ముదిరాజ్ చైతన్య వేదిక డిమాండ్..**

**భూత్పూర్,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 65లక్షల జనాభా కలిగి ఉన్న ముదిరాజ్‌లకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతోందని పేర్కొంటూ ఆదివారం భూత్పూర్‌లో ముదిరాజ్ చైతన్య వేదిక భారీ ర్యాలీ నిర్వహించింది.ర్యాలీకి పాలమూరు ఉమ్మడి జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ముదిరాజ్‌లు హాజరయ్యారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు,వేదిక ఇంచార్జి పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీనుద్దేశించి పుష్పలత మాట్లాడుతూ ముదిరాజ్‌లకు చట్టసభల్లో ముదిరాజ్ జనాభా ప్రకారం దమాషా పద్దతిన 30సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్‌లను బీసీడీ గ్రూప్‌లో చేర్చడం వల్ల తీరని అన్యాయానికి గురౌతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లను బీసీ డీ గ్రూప్ కాకుండా బీసీ ఏ గ్రూప్‌లో చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.ముదిరాజ్ కులానికి జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి ముదిరాజ్ చైతన్య వేదిక పాలమూరు ఉమ్మడి జిల్లాల అన్ని నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున ముది రాజ్ చైతన్య వేదిక ర్యాలీ చేపడతున్నదని ముదిరాజ్ సభ్యులు కలిసి కట్టుగా పోరాడి హక్కులను కాపాడుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకు డు శివరమేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు పులగుర్ల మల్లేష్,జైదు శ్రీను,చీపుర్ల భీంరాజ్, తరుణ్ ముదిరాజ్,ముత్యాల బాలప్ప,గొడుగు వెంకట్ రాజ్,ఎంకంపల్లి మల్లేష్, పట్నం శ్రీశైలం,చీపుర్ల సాయిలు,లపులగుర్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ముదిరాజ్ చైతన్య వేదిక సభ్యులు,నాయకులకు భూత్పూర్‌లో శాలువలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.




భూత్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముదిరాజ్ చైతన్య వేదిక సభ్యులు

## వైస్ చైర్మన్ సోదరుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి..!!

**భూత్పూర్,సెప్టెంబర్3, ప్రభాతవార్త:** భూత్పూర్ వైస్ చైర్మన్ కెంద్యాల శ్రీనివాసులు సోదరుడు కెంద్యాల సుదాకర్ రెండ్రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందగా విషయం తెల్సుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డిలతో కలిసి అమిస్తాపూర్‌కు వెళ్లి కెంద్యాల కుటుంభీకుల్ని ఓదార్చి పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్,మూస బాలస్వామి,సత్తూర్ అశోక్‌గౌడ్,మేకల సత్యనారాయణ, ఆగిరి సత్యం, శివరాజ్ తదితరులున్నారు.

**కప్పెట జాఫర్‌ఖాన్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం**

భూత్పూర్ మండలం కప్పెట గ్రామ నివాసి జాఫర్‌ఖాన్ ప్రమాదవశాత్తు చెర్వులో పడి మృతి చెందగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి జాఫర్‌ఖాన్ కుటుంబీకులకు రు.10వేల ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్,ఎంపిపి చైర్మన్లు సత్తూర్ బస్వరాజ్ గౌడ్,కదిరే శేఖర్‌రెడ్డితో పాటు వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్ ఇతర నాయకులు ఉన్నారు.

## మల్లన్న స్వామి దేవాలయ ముఖద్వారానికి భూమి పూజ..



**వెల్దండ, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని రాచూర్ రోడ్డులో వెలిసిన మల్లన్నస్వామి ఆలయానికి దాత యెన్నం ఆసుపత్రి చైర్మన్ హరికాంత్‌రెడ్డి సహకారంతో నిర్మిస్తున్న ముఖ ద్వారానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, దాత యెన్నం అంజన్‌రెడ్డిలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో వెలిసిన మలన్నస్వామి దేవాలయానికి ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌జంగిలి నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు అలీ, అమరనాథ్‌యాదవ్, రవీందర్‌యాదవ్, నిరంజన్, మల్లయ , కొండల్, శ్రీశైలంతో పాటు తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్‌లకు శాసనసభ టికెట్లు కేటాయించాలి..



**వెల్దండ, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** రానున్న శాసనసభ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 46వేలకు పైగా ముదిరాజ్ ఓటు బ్యాంక్ ఉందని, ప్రతి ఎన్నికల్లో ముదిరాజ్‌లను ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటున్నారని, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, ఏ పార్టీ ప్రోత్సహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లకు ఏ పార్టీ కూడా టికెట్ కేటాయించని యెడల ఆయా పార్టీలకు శాసనసభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ముదిరాజ్ కులస్థులకు అండగా ఉండే పార్టీలకు,నాయకులకు మద్దతిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణ ముదిరాజ్, లింగం ముదిరాజ్, బొక్కల శ్రీను, ఎర్ర శ్రీను, శ్రీశైలం ముదిరాజ్, శేఖర్,మల్లేష్, రమేష్, గోపాల్,శ్యాం, రామకృష్ణ, శంకర్, శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా ఉర్సు..



**దేవరకద్ర,సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో కొలువుదీరిన హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా 3వ ఉర్సు వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రతి ఏడాది మొహ్మద్ గౌస్ బాబా కుమారుడు మొహ్మద్ మక్దూమ్ బాబా సజ్జాదెనషీన్ అధ్వర్యంలో ఈ ఉర్సు వేడుకలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈనెల 4న ఉర్సు వేడుకలు ముగుస్తాయి.ఈ సందర్బంగా ఉర్సు మొదటిరోజు గుసూల్‌షరీ ఫ్ కార్యక్రమంతో దర్గా ఉర్సు వేడుకలకు శ్రీకారం చుట్టారు.అలాగే 3న ఖత్మే ఖరాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉర్సు వేడుకల సందర్బంగా హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా సమాదిని రకరకాల పూ లతో అలంకరించారు.అలాగే దర్గాను రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంక రించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో దేవరకద్రకు తరలివస్తున్నారు.

## కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు...

**ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



**వంగూరు, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వంగూరు మండలం ఎల్లమ్మ రంగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మలిదశ ఉద్యమనాయకుడు కృష్ణయ్య మృతి చెందడం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణయ్య గత 15 రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం స్వగ్రామమైన రంగాపూర్ గ్రామానికి మృతదేహన్ని తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. కృష్ణయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేమని, వంగూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎంతోకృషి చేశారన్నారు. ఆయన వెంట కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్యా, సింగిల్ విండో డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, పలువురు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## అర్హులైన వారికి డ్రైవింగ్ లైసెన్స్ అందించడమే ధ్యేయం...



**కల్వకుర్తి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి యువతీ, యువకులతో పాటు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ అందించడమే ధ్యేయంగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆమనగల్లు మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, గ్రామ పంచాయతీల్లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంప్‌లు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. లైసెన్స్‌లు కావాల్సిన అభ్యర్థులు ఆధార్‌కార్డు, 10వ తరగతి మెమో జిరాక్స్‌లతో సంప్రదించాలని కోరారు. 2వేలకు పైగా ధరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షులు మానయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, నాయకులు రాజశేఖర్, శ్రీరాములు, మైసయ్య, జంగయ్య, అలీ, కృష్ణ, శ్రీధర్, జంతుక అశోక్, ప్రసాద్, లక్ష్మణ్, నవీన్, రాజ్‌కుమార్, మహేష్ తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లాలో 4 సీట్లు కేటాయించాలి...

**మొదటిపేజీ తరువాయి భాగం..**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఓయూ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు

రాష్ట్రంలో సుమారు 31లక్షల గిరిజన జనాభా కలిగి ఉన్నారని, రాష్ట్రంలో 75 నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపునకు గిరిజన ఓటర్లు నిర్దేశిస్తారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో ఒక్క గిరిజన నాయకుడికి స్థానం కల్పించకపోవడం బాధకరమని నిప్పులు చెరిగారు. ఉమ్మడి జిల్లాలో కొడంగల్, షాద్‌నగర్, జడ్చర్ల, నారాయణపేట నియోజకవర్గాలను గిరిజన సామాజిక వర్గాలకు కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. అచ్చంపేట 84వేలకు పైగా, కల్వకుర్తిలో 42వేలకు పైగా గిరిజన ఓటర్లు ఉన్నారని, ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో అభ్యర్థుల గెలుపును గిరిజన ఓటర్లు శాశిస్తారని ఆయన అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఏనాడు తెలంగాణ ఉద్యమం చేయనివారికి ప్రాధాన్య తనిచ్చారని, ఈ ప్రాంతంలో, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాలు నడిపింది తామని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచించాలని ఆయన కోరారు. ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల్లో గిరిజనులు కన్నెర్ర చేస్తే ఏ పార్టీ కూడా గెలువదన్నారు. గిరిజనులను విస్మరిస్తే ఖచ్చితంగా ఒడిస్తామన్నారు. సమావేశంలో బాలునాయక్, ఓయూ స్కాలర్ వెంకటేష్, శ్రీరామ్, పవన్, నరేష్ తదితరులు ఉన్నారు.

# మన్యంకొండలో ఘనంగా తిరుచ్చిసేవ..!

**- అలంకరణలో శ్రీదేవి భూధేవి సమేతంగా స్వామివారి దర్శనం**



స్వామివారికి హారతి ఇస్తున్న చైర్మన్ అళహరి మధుసూధన్‌కుమార్



అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారు

**దేవరకద్ర,సెప్టెంబరు 03 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్బంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవి భూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్బంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్బంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు.ఈసందర్బంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసిం హ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి..

**వామపక్ష రైతు సంఘాలు డిమాండ్**



అమరచింత జడ్పీ.హెచ్.ఎస్ పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

**అమరచింత,సెప్టెంబర్03,ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటలకు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని వామపక్ష రైతు సంఘాల నాయకులు,కే రాజన్న,బి వెంకటేష్, రాబర్ట్ డిమాండ్ చేశారు.ఆదివారం అమరచింత మండల కేంద్రంలో జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందని వారు అన్నారు.రైతుల సమస్యల పరిష్కారించాలని ఢిల్లీలో రైతులు ఉద్యమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమాన్ని అణిచివేయడానికి 750 మంది రైతుల ప్రాణాలను కేంద్ర ప్రభుత్వం బలి తీసుకుందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం రైతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అలాగే రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని వామపక్ష రైతు సంఘాల పిలుపు మేరకు ఈ నెల 4న అమరచింతలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రైతులు భారీగా తరలిరావాలని వారు రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో అజయ్,ప్రసాద్,శ్యాంసుందర తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు..

**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



పార్టీలో చేరిన నాయకులతో డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట,సెప్టెంబర్03 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం మాలెపల్లి గ్రామంలో 100 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఈ ప్రాంత ప్రజలు అనుభవిస్తున్న దౌర్భగ్యాన్ని పారద్రోలేందుకు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అచ్చంపేట ప్రాంతంలో రాచరిక, రాక్షస పాలన కొనసాగుతోందని, బెదిరింపులతో ఎన్నాళ్లు పాలన కొనసాగిస్తారని ఆయన ప్రశ్నించారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అచ్చంపేట అభివృద్ధికి అమడదూరమైందన్నారు. అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్భాలు పలుకడమే తప్ప ఒరగబెట్టిందేమి లేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, అడ్వకేట్ రాజేందర్, ఉపాధ్యక్షులు మైసయ్య, శ్రీనివాస్, మహేష్, రమేష్, దశరథ్, వెంకటేష్, శేఖర్, స్వామి, పరమేష్, బాల్‌రాజు, శ్రీరామ్, మల్లేష్, రమేష్, నరేష్, బాలీష్టర్, యోగేష్, శివ, సత్యనారాయణ, సునిల్, తిరుపతి, చందు, యాదగిరి, సందీప్, ఆంజనేయులు, లింగస్వామి, బంగారయ్య, రామస్వామి, లింగమయ్య, వెంకటయ్య,లక్ష్మయ్య, ఖాసీం తదితరులు ఉన్నారు.

# వాసవీక్లబ్, కేసీజీఎఫ్, వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...




అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వాసవీక్లబ్ వారోత్స వాల్లో భాగంగా 3వ రోజు కల్వకుర్తిలోని పశువుల సంతలో వాసవీ క్లబ్ కేసీజీఎఫ్ మరియు వనితక్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని ప్రశంసించారు. ఎంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఆకలిని తీర్చే కార్యక్రమం వాసవీక్లబ్ ద్వారా చేపట్టడం చాలా అభినందించాల్సిన విషయమని చెప్పారు. రాబోవు రోజుల్లో వాసవీక్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి సమాజంలోని అన్ని వర్గాల వారికి సేవలందించాలని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి జూలూరి రమేష్‌బాబుకు వాసవీక్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ అధికారి గుగ్గిళ్ల శంకర్, రీజియన్ సెక్రటరి జూలూరి సత్యనారాయణ, వాసవీక్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీనివాసులు, వనితక్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీ లక్ష్మి, వాసవిక్లబ్ కోశాధికారి దుగ్గి అశోక్‌కుమార్, వనితక్లబ్ కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన అమ్మవారి ఆలయం...





విద్యుద్దీపాలతో అమ్మవారి ఆలయం

**వంగూరు,సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వంగూరు మండల కేం ద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గెల్వెలాంబ మాత బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు వివిధ జిల్లాల నుంచి రానున్న భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చేందుకు ఆలయం ప్రాంగణం, అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో రూపుదిద్దుకుంది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మిఠాయి బండారాలు, ఆట వస్తువుల దుకాణాలు వెలిశాయి. అమ్మవారి ఆలయాన్ని విద్యుద్దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. గ్రామం లో కాషాయ ధ్వజాలు, తోరణాలతో గ్రామాల నుంచి వచ్చే భక్తులకు స్వాగత తోరణాలను భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. అమ్మ వారి బ్రహ్మోత్సవాలకు హాజరవుతున్న భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి...



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

**కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశాన్ని కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ హజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, పేదలపై భారాలు వేస్తూ కార్పోరేట్లకు, పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రాయితీలు అందిస్తుందన్నారు. 2014లో ఇచ్చిన హామీలు కూడా నేటికి నేరవేర్చలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయిందని, దళిత గిరిజనులకు 3 ఎకరాల భూమి మరుగున పడేశారని, రుణమాఫీ 5 సంవత్సరాల వరకు నిలిపివేసి కేవలం ఓట్ల కోసమే వడ్డీ మాత్రమే మాఫీ చేశారని, అసలు, వడ్డీ పూర్తిగా మాఫీ చేయాలన్నారు. వారం రోజుల్లో గ్రామాల్లోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు, గీత, దేశ్య, ఆంజనేయులు, బాల్‌రెడ్డి, శ్రీను, నర్సింహ్మా, బాలస్వామి పాల్గొన్నారు.

## వివాహా రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎంపీటీసీ..



**వీపనగండ్ల, సెప్టెంబర్04,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన శ్రీ వరలక్ష్మి. వంగూరు గంగిరెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమార్తె మనీషా శ్రీనాథ్ రెడ్డిల వివాహ రిసెప్షన్‌కు హాజరైన వీపనగండ్ల ఎంపీటీసీ గండ్లపల్లి భాస్కర్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి కరుణాకర్ రెడ్డి, కే.రాఘువేందర్ రెడ్డి,నరసింహ,శేఖర్,రవీందర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కనుకదుర్గమాత బోనాలు..



**అచ్చంపేట, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గం పదర మండలంలోని చిట్లంకుంట గ్రామంలో వెలిసిన కనుకదుర్గమాత అమ్మవారి బోనాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం అమ్మవారికి అభిషేకం, మధ్యాహ్నం 3 గంటలకు భోనాలు, డీజే, దప్పు మేళాలతో అమ్మవారికి ఘనంగా బోనాలు నిర్వహిస్తారు. నిర్వాహకులు అతిరాంబాబాజీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి...



**కల్వకుర్తి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన గోళి శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా గోళి శ్రీనివాస్‌రెడ్డిని సీఎం కేసీఆర్ ఎంపిక చేయడంతో ఆదివారం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా ఎంపికైన గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సీఎం కేసీఆర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## అకాల వర్ష ప్రభావ పరిస్థితులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** కల్వకుర్తిలో శనివారం రాత్రి భారీగా కురిసిన వర్షాలకు పట్టణ పరిధిలోని వివిధ కాలనీల్లో ఉన్న లోతటు ప్రాంతాల్లో నిలిచిన వర్ష ప్రభావ పరిస్థితులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆదివారం పరిశీలించారు. అనంతరం తక్షణ చర్యల క్రింద మున్సిపల్ సిబ్బందితో వివిధ కాలనీల్లో నిలిచిన నీటిని తొలగించారు. ఎల్లికల్ రోడ్డుపై నీరు పారడంతో వాహనాల రాక పోకలకు ఇబ్బందులు తలెత్తిన విషయాన్ని గుర్తించి జేసీబీ సహయంతో రోడ్డుపై ఉన్న మురుగును తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆశ్రిత్‌కుమార్, మున్సి పల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పెద్ద దీన్నేలో మోటర్ల స్టార్టర్లు... డ్రిప్ పైపులు ధ్వంసం...

**బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు**

**ఇటీక్యాల, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో రైతుల వ్యవసాయ పొలాల దగ్గర వ్యవసాయ మోటార్లకు ఉన్న స్టార్టర్లు, డ్రిప్ పైపులను ధ్వంసం చేసినట్లు, ఇందులో ఐదుగురు రైతులకు చెందిన వాటిపై గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసినట్లు బాధితులు తెలిపారు. గ్రామంలోని ఐదుగురు రైతులకు చెందిన వ్యవసాయ మోటార్ల దగ్గర ఘటన చోటు చేసుకోవడంతో బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పెద్దదిన్నె బాధిత రైతులు తెలిపారు. ఇలాంటి గత మూడు నెలల క్రితం కూడా చోటు చేసుకుంటున్నాయని, పోలీసులు దృష్టి సారించి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని బాధిత రైతులు వాపోతున్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయండి

**ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ**



**వీపనగండ్ల,సెప్టెంబర్4, ప్రభాతవార్త :** వీపనగండ్ల ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ,సెప్టెంబర్ 8,9,10వ తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేశాయని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తొలగిస్తున్న సర్పంచ్,పారిశుద్ధ కార్మికులు

**వీపనగండ్ల ,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వీపనగండ్ల నుండి తూముకుంటకు వెళ్లే రోడ్డు మార్గంలో ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి వాహనదారులకు, వాహనాలకు ఇబ్బందికరంగా మారడంతో సర్పంచ్ నరసింహారెడ్డి చొరవ తీసుకొని,పారిశుద్ధ కార్మికులతో రోడ్డుపైకి ఏవుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది.దీనితో వాహనదారులు సర్పంచ్,పారిశుద్ధ కార్మికులను అభినందించారు.



